PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 129 | 23 ఆదివారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

## హర్మూజ్‌పై ట్రంప్

# కొత్త మెలిక

● ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు

**వాషింగ్టన్,ఆగస్ట్22(పజా సీమ)**

పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసాయి తారా స్థాయికి చేరేలా ఉన్నాయి. హర్మూజ్ జలసంధి విషయంలో ఇరుదేశాలు పట్టువీడక పోవడమే అందుకు కారణం. హర్మూజ్‌ను తమ భూభాగంగా ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు.






02

## యూపి ఎన్నికల్లో

# పటిష్ట చర్యలు...

● యోగి సహా 52మంది నేతలకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు

## ఫ్లోరైడ్ జిల్లాలకు వరంగా వెలిగొండ

● ఆయా ప్రాంతా ప్రలజ నీటి కష్టాలు తొలగిపోతాయి

● మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి,ఆగస్ట్22పజా సీమ)**

ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల్లోని కరవు, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు వెలిగొండ ప్రాజెక్టు వరమని ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆయా ప్రాంతాల ప్రజల నీటి కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆగస్టు 31న వెలిగొండను సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...






# ప్రతి గ్రామం మారాలి

# జీరో వేస్ట్...

- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- స్వచ్ఛ అలమండ కోడూరుగా మార్చిన గ్రీన్ అంబాసిడర్‌లకు సత్కారం
- పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేసి మొమెంటోలు అందజేత

**అనకాపల్లి, ఆగస్టు 22, పజా సీమ)**

అలమండ కోడూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛ అలమండ కోడూరుగా మార్చిన గ్రీన్ అంబాసిడర్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు సత్కారం చేసారు.పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేసి మొమెంటోలు అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నారాయణ, కొల్లు రవీంద్ర, ఎంపీలు రమేష్, విజయ్ అనకాపల్లి జిల్లా ఎన్డీఏ కి కంచుకోట. . ...మిగతా 2 లో...




## లా గ్రాడ్యుయేట్లకు సుప్రీంకోర్టు గుడ్ న్యూస్..

# అర్హత సడలింపు...

- జడ్జి పరీక్షలకు మూడేళ్ల ప్రాక్టీస్ నిబంధన సడలింపు
- ఇకపై ఏడాది అనుభవంతోనే పరీక్షకు హాజరయ్యే అవకాశం
- 2:1 మెజారిటీతో సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఎంపికైన వారికి రెండేళ్ల పాటు ప్రత్యేక శిక్షణ, క్లర్క్‌షిప్
- 2027 ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధన పూర్తిస్థాయిలో అమలు

జ్యుడీషియల్ సర్వీసెస్ (న్యాయమూర్తుల నియామక) పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల అర్హత విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. న్యాయవాదిగా కనీసం మూడేళ్ల అనుభవం ఉండాలన్న నిబంధనను సడలించిన ధర్మాసనం, ఇకపై ఏడాది పాటు ప్రాక్టీస్ చేసిన అనుభవం ఉంటే సరిపోతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఏజీ మసీహ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం 2:1 మెజారిటీతో ఈ తీర్పును వెలువరించింది. ...మిగతా 2 లో...



## అనకాపల్లికి గోదావరి నీళ్లు తెప్పిస్తాం

● వచ్చే నెలలోనే నీటిని రప్పించి చెరువులు నింపుతాం

● అనకాపల్లి పర్యటనలో సింఎం చంద్రబాబు

**అనకాపల్లి,ఆగస్ట్22(పజా సీమ)**

అనకాపల్లికి నీళ్లు తెచ్చే బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. త్వరలోనే అనకాపల్లి, విశాఖకు గోదావరి నీళ్లు తీసుకొస్తామని.. జిల్లాలో ప్రతి చెరువు, రిజర్వాయర్లను నింపుతామని వెల్లడించారు. సెప్టెంబర్ తొలి వారంలోనే అనకాపల్లికి నీళ్లు తెచ్చి చూపిస్తామని పేర్కొన్నారు. 'మేం చేస్తున్న పనులను అభినందిస్తే అదే పెద్ద కిక్' అని చెప్పుకొచ్చారు. ...మిగతా 2 లో...



## టారిఫ్‌లతోనే అమెరికా

# ధనిక దేశంగా మారింది

- సుంకాలే తనకెంతో ఇష్టమైన పదమని చెప్పిన అమెరికా అధ్యక్షుడు
- విదేశీ కంపెనీలు అమెరికాలోనే కార్ల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నాయని వెల్లడి
- టారిఫ్‌ల వల్లే దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరణ
- డెమొక్రాట్లు గెలిస్తే పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని హెచ్చరిక

# 'గొడ్డలి పార్టీ' చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి

● టిడిపి శ్రేణులు ఐక్యంగా వైసిపిని అడ్డుకోవాలి

● టిడిపి కేడర్ సమావేశంలో లోకేశ్

**విజయనగరం,ఆగస్ట్22(ప్రజా సీమ) :**

టీడీపీ నియోజకవర్గ కేడర్ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ముఖ్య మంత్రి ఎలా అయ్యారో తనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.

...మిగతా 2 లో...

# నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలు.

● 31న సీఎం చేతుల మీదుగా వెలిగొండ ప్రారంభోత్సవం.

● నిర్వాసితులకు నేడు మరో 250 కోట్లు పరిహారం పంపిణీ.

**ఉండవల్లి, ఆగస్టు 22 (ప్రజా సీమ) ::**

వెనుకబడిన, ఫ్లోరైడ్ భాదిత ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టును ఈనెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిం చనున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు.



మిగతా 2లో

# అనకాపల్లికి గోదావరి నీళ్లు తెప్పిస్తాం

మొదటిపేజీ తరువాయి

జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. అనకాపల్లి అంటే బెల్లం ఒక్కటే కాదని.. ఇండస్ట్రియల్ ఏరియా అని అన్నారు. రాబోయే రోజుల్లో దేశంలోనే అనకాపల్లి జిల్లా నం.1 అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. మంచిపనులు చేస్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని సీఎం మండిపడ్డారు. విమర్శలు చేసేవారికి డేటా సెంటర్ అంటే తెలియదని విమర్శించారు. ఇప్పటి వరకు డేటా సెంటర్ ప్రారంభం కాలేదని, తాగడానికి నీళ్లు లేవంటూ దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డేటా సెంటర్ వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. డేటా సెంటర్లతో ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు. దేశంలో తొలిసారి క్వాంటం కంప్యూటర్ అమరావతికి వస్తోందన్నారు. విద్యార్థులకు ఇప్పటి నుంచే ంతి టెక్నాలజీ నేర్పాలని సూచించారు. ంతి నేర్చుకుంటే రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని జయించవచ్చారు. భివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు మాత్రమే కాదని.. పర్యావరణ పరిరక్షణ కూడా అభివృద్ధిలో భాగమే అని చంద్రబాబు అన్నారు. చెత్త నుంచి కంపోస్ట్, కరెంట్, గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామం జీరో వేస్ట్ పంచాయతీగా తయారుకావాలని సూచించారు. ఆడబిడ్డల కోసం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మూడు గ్యాస్ సిలిండర్ల డబ్బులను 4 నెలలకోసారి జమ చేస్తామన్నారు. ఇండక్షన్ స్టవ్‌లు పెట్టుకుంటే గ్యాస్‌తో కూడా అంత పని ఉండదని అన్నారు. ÷రిడ్డలి పార్టీ అరాచకాన్ని నమ్ముకుందని.. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారన్నారు. చాలాచోట్ల భూములను కబ్జా చేశారని ఆరోపించారు. వైసీపీ తప్పులను సరిదిద్దడానికి మూడేళ్లు పట్టిందన్నారు. విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఆ÷ూఅలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. ప్రజలు నిజాయితీగా ఉంటే తప్పుడు రాజకీయాలు చేసేవాళ్లు భయపడతారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# 'గొడ్డలి పార్టీ' చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి

మొదటిపేజీ తరువాయి

'గొడ్డలి పార్టీ' చెప్పేది ఒకటి.. చేసేది మరొకటని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ శ్రేణుల్లో చాలామందిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించిన లోకేశ్.. ఎక్కడెక్కడ అక్రమ కేసులు నమోదు చేశారో వాటన్నింటినీ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ ప్రయత్నాలు చేస్తోందని, అయితే టీడీపీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది' అని వ్యాఖ్యానించారు. మూడు పర్యాయాల పాటు టీడీపీ అధికారంలో ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేడర్ సమావేశం అనంతరం 2023-24 సంవత్సరంలో 'భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఉత్తమ పనితీరు కనబరిచిన 100 మంది టీడీపీ కార్యకర్తలకు నారా లోకేశ్ ప్రశంసాపత్రాలు అందజేశారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా కేడర్‌లో మరింత ఉత్సాహం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రతి గ్రామం మారాలి జీరో వేస్ట్...

మొదటిపేజీ తరువాయి

అనకాపల్లి అంటే బెల్లం ఒకటే కాదు ఇప్పుడు ఆర్సెలార్ మిట్టల్, డేటా సెంటర్లు, పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్. భవిష్యత్ లో అనకాపల్లి నెంబర్ 1 జిల్లాగా తీర్చి దిద్దుతాం అన్నారు. ఇంకేమన్నారంటే...ఉత్తరాంధ్ర కు మణిహారం గా ఏఎస్ఆర్ విమానాశ్రయం ఇటీవలే ప్రారంభించుకున్నాం. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ఆశలకు, కలలకు రెక్కలు తొడుగుతుంది. ఏఐ, డేటా సెంటర్ల గురించి చిన్నారులు కూడా మాట్లాడటం సంతోషంగా ఉంది. దేశంలో మొదటి సారి క్వాంటం కంప్యూ టింగ్ మన రాష్ట్రానికి తీసుకురావడం గర్వకారణం. వచ్చే నెల మొదటివారంలో అనకాపల్లి కి గోదావరి నీళ్లు తీసుకువస్తున్నాం. డేటా సెంటర్ ల పై కొందరు లేని పోనీ దుష్ప్రచారం చేస్తున్నారు. వారికి డేటా సెంటర్ల వల్ల కలిగే లాభాలు తెలీదు. డేటా సెంటర్ నిర్మాణమే ఇంకా ప్రారంభమే కాలేదు. అప్పుడే నీళ్లు ఇంకి పోయాయని చెప్తున్నారు. డేటా సెంటర్ ఒకటి ప్రారంబిస్తే 5 వచ్చాయి. 5 గిగావాట్లు ఇక్కడికి వస్తే లక్షల మంది ఏఐ ప్రొఫెషనల్స్ తయారవుతారు. అన్ని డేటా సెంటర్లకు కలిపి 3.5 టీఎంసీల నీరు మాత్రమే అవసరం అవుతుంది.. పోలవరం నుంచి వచ్చే నీళ్లు అనకాపల్లిలోని ప్రతి చెరువును నింపుతాం. అభివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలే కాదు. స్వచ్ఛమైన ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ కూడా. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛత గురించి, సమాజ హితం కోసం పని చేయాలని పిలుపు ఇస్తున్నాను.. ఇళ్లు, రోడ్లు, పరిసరాలు అన్ని మనవే అన్న భావనలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇక్కడి ధర్మ కోనేరును పునరుద్ధరించారు. పారిశుధ్య కార్మికులను, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంధ సంస్థలను అభినందిస్తున్నా. మనఊరు-మన బాధ్యత సంకల్పం అందరూ తీసుకోవాలి. మన ఇల్లు, వీధి, కార్యాలయం, స్కూల్, మార్కెట్ వంటి అన్నీ పరిశుభ్రంగా తయారవ్వాలి. అప్పుడే స్వచ్ఛమైన పర్యావరణం ఉంటుంది. 2047 నాటికి దేశం అగ్రదేశంగా వికసిత్ భారత్ గా మారుతుంది. ఏపీ కూడా 2047 నాటికి తలసరి ఆదాయం పెరుగుతుంది. గడచిన రెండేళ్లలో రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశాం. గత ప్రభుత్వంలో గుట్టలు గుట్టలుగా చెత్తను పోగేశారు. దీంతో వర్షం పడిన సమయంలో భూగర్భ జలాల్లో కలుషితం అయ్యాయి. చెత్త నుంచి సంపద సృష్టించడం అంటే ఆశ్చర్యంగా చూశారు. చెత్తనుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నాం. స్వచ్ఛ రథాలు పెట్టి ఊరూరా పంపి వేస్ట్ తీసుకుని నిత్యవసర సరుకులు అందిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేలా చర్యలు చేపట్టాం. స్వయం పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం. కూటమి ప్రభుత్వం రెండింతలు సంక్షేమం అందిస్తూ అభివృద్ధి చేస్తోంది. గత పాలకులు సంక్షేమం ఇస్తున్నామని రోడ్లు వేయలేదు. మేం రోడ్ల రూపు రేఖలు మార్చాం. ప్రజలు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలని పిలుపునిస్తున్నాను. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యతను ప్రజలే తీసుకోవాలి. అప్పుడే రాజకీయనేతలూ తప్పులు చేయరు. 5 ఏళ్ల పాటు గొడ్డలి పార్టీ విధ్వంసాలను, నేరాలను, ఘోరాలనే నమ్ముకుంది. 2019-24 మధ్య నకిలీ మద్యం కారణంగా 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారు. ఇష్టానుసారంగా కల్తీమద్యంతో రాష్ట్రాన్ని గొడ్డలి పార్టీ సర్వనాశనం చేసింది. ఇప్పుడు ప్రతీ నెలా 9 తేదీన మీ భూమి- మీహక్కు పేరిట రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. మెగా డీఎస్సీని అడ్డుకోడానికి 3 వందల పిటీషన్లు వేశారు. ఎవరో ఎక్కడో డబ్బులు అడిగారని మొత్తం డీఎస్సీకి అంటగట్టే ప్రయత్నం జరుగుతోంది. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరిస్తున్నాను. ప్రజలూ మంచినీ చెడును విశ్లేషించి మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలి. రైవాడ ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తాం.

# నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలు.

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాజెక్టు ఫేజ్- 1 ప్రారంభం ద్వారా 10.7 టిఎంసిల కృష్ణమ్మ జలాలను నల్లమల సాగర్ కు ప్రవహింప జేయబోతున్నామని ఆయన వివరించారు. వెలిగొండ నిర్వాసితులకు సంబంధించి మూడవ విడతగా శనివారం ఉదయం 250 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు ఉద్దేశించిన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో ఈ జిల్లాల ప్రజల దశ, దిశ మారబోతోందని ఆయన అన్నారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వెలిగొండకు శ్రీకారం చుట్టారని, మళ్లీ ఆయనే, నేడు ముఖ్యమంత్రిగా వెలిగొండను ప్రారంభించబోతుండటం ఒక చరిత్రగా రామానాయుడు అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు వల్ల 4.47 లక్షల ఎకరాలకు సాగు, 23 లక్షల మందికి త్రాగు నీరందుతుందని ఆయన చెప్పారు. అలాగే వెలిగొండ నిర్వాసితులకు మూడు దశల్లో కేవలం 40 రోజుల వ్యవధిలో 760 కోట్ల రూపాయలను అందజేయటం, నిర్వాసితుల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న బాధ్యతకు, ఆదరాభిమానాలకు నిదర్శనం అన్నారు. వెలిగొండ కు భూములు ఇచ్చిన త్యాగాధనులకు పరిహారం ఇచ్చాకే, నీళ్ళు వదలాలని చంద్రబాబు చెప్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2250 కోట్లు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ రెండేళ్లలో ఇచ్చిన సంగతి కూడా ఆయన తెలియజేశారు. మొత్తం మీద కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ళలోనే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వాసితులకు 3 వేల కోట్లు పరిహారం అందజేశామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు లో అర్హత ఉన్న ఆఖరి నిర్వాసితుడి వరకు న్యాయం చేస్తామని రామానాయుడు హామీ ఇచ్చారు. కాగా నాడు గొడ్డలి పార్టీ ప్రభుత్వ హయాంలో వెలిగొండ పనులు పూర్తవ్వకుండా, జగన్ జాతికి అంకితం చేసి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేశాడన్నారు. ఎల్ నినో వంటి క్లిష్ట సమయం లో నల్లమల సాగర్ కు 10.7 టీఎంసీ ల కృష్ణా జలాలను తీసుకొస్తున్నా మంటే చంద్రబాబు ముందుచూపుకి, దార్శనికతకు నిదర్శనం అని అన్నారు. భవిష్యత్ లో వెలిగొండ నీళ్లతో ప్రకాశం జిల్లా సస్యశ్యామలం కాబోతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇంఛార్జ్ ఎరిక్షన్ బాబు, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులు పాల్గొన్నారు.

## లా గ్రాడ్యుయేట్లకు సుప్రీంకోర్టు గుడ్ న్యూస్..

# అర్హత సడలింపు...

మొదటిపేజీ తరువాయి

అయితే, జస్టిస్ వినోద్ చంద్రన్ ఈ తీర్పుతో విభేదించారు. గతంలో 2025 మే నెలలో ఇచ్చిన తీర్పు ప్రకారం, జడ్జి పరీక్ష రాయాలంటే లా గ్రాడ్యుయేట్లకు మూడేళ్ల పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ ఉండటం తప్పనిసరి. తాజా తీర్పుతో ఈ నిబంధన మారింది. ఇకపై ఏడాది అనుభవం ఉన్నవారు ప్రిలిమినరీ స్థాయి జ్యుడీషియల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరుకావచ్చు. అయితే, ప్రవేశ నిబంధనలను సడలించినప్పటికీ, ఎంపికైన అభ్యర్థులకు కఠినమైన శిక్షణ ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షలో ఎంపికైన వారు రెండేళ్ల పాటు ప్రత్యేక శిక్షణ, పర్యవేక్షణలో ఉండాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా ఏడాది పాటు జ్యుడీషియల్ అకాడమీలో సమగ్ర శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత మరో ఏడాది పాటు క్లర్క్‌షిప్ చేయాలి. దీనిలో మొదటి ఆరు నెలలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్/జిల్లా సెషన్స్ జడ్జి వద్ద, తర్వాతి ఆరు నెలలు హైకోర్టు జడ్జి వద్ద పనిచేయాల్సి ఉంటుంది. ఈ రెండేళ్ల కాలంలో వారి పనితీరును అంచనా వేసిన తర్వాతే తుది నియామకాన్ని ఖరారు చేస్తారు. 2025 నాటి తీర్పు వెలువడి ఇప్పటికే ఏడాది పూర్తయినందున, ఇటీవలి లా గ్రాడ్యుయేట్లు ఏడాది ప్రాక్టీస్ పూర్తి చేసినట్లుగానే భావిస్తామని, దీని కోసం ప్రత్యేక సర్టిఫికెట్ అవసరం లేదని కోర్టు పేర్కొంది. అయితే, 2027 ఏప్రిల్ 1 నుంచి వెలువడే సివిల్ జడ్జి (జూనియర్ జడ్జి) నోటిఫికేషన్లకు మాత్రం ఏడాది అనుభవం తప్పనిసరిగా ఉండాలి. ఈ నూతన విధానం ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుందని, ఆ తర్వాత దీనిని సమీక్షిస్తామని ధర్మాసనం వెల్లడించింది.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. డీఎంకే

# సంచలన నిర్ణయాలు..!

మొదటిపేజీ తరువాయి

జిల్లా పార్టీ కార్యదర్శుల పదవికి అత్యధికంగా 70 ఏళ్ల వరకు వయోపరిమితి విధించారు. ఈ పదవుల్లో ఎన్నికైన వారు గరిష్ఠంగా రెండు టర్మ్ లు మాత్రమే కొనసాగేందుకు అవకాశం ఉంటుంది. దీంతో పార్టీ పదవుల్లో కొత్తవారికి అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు. స్థానిక సంస్థాగత విభాగాల నిర్మాణం లోనూ డీఎంకే మార్పులు చేసింది. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్‌లో ఒక్కో ఏరియా కమిటీ పరిధిలో సగటున 40 వేల మంది ఓటర్లు ఉండేలా నిర్ణయించారు. ఇతర మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ సంఖ్యను 30 వేలుగా నిర్ణయించారు. సిటీ కమిటీల పరిధిలో కూడా సగటున 40 వేల మంది ఓటర్లు ఉండేలా తీర్మానం చేశారు. ఈ మార్పులను డీఎంకే ఎంపీ పి. విల్సన్ స్వాగతించారు. ఇవి పార్టీ సంస్థాగత వ్యవస్థలో మంచి నిర్మాణాత్మక సంస్కరణలని, అందరికీ మేలు చేసే నిర్ణయాలని ఆయన పేర్కొన్నారు.



## యూపి ఎన్నికల్లో

# పటిష్ట చర్యలు...

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ,ఆగస్ట్22( ప్రజాక్రాంతి):**

ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్య నేతలకు బులెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశారు. సుమారు 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ ఖరీదు సుమారు 10 లక్షలు ఉన్నట్లు భావిస్తున్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ చీఫ్ మాయావతికి కూడా ఆ జాకెట్లను అందజేశారు. భద్రతలో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. వీరితో పాటు ఆ జాబితాలో 11 మంది మంత్రులు ఉన్నారు. సంజయ్ నిషాద్, నంద్ గోపాల్ గుప్తా, ఓం ప్రకాశ్ రాజ్‌భర్, బీజేపీ నేత అపర్ణయాదవ్ ఉన్నారు. తొలి దశలో 8 మందికి , రెండో దశలో 44 మందికి జాకెట్లను అందజేశారు. బీజేపీ నేతలు స్వతంత్ర దేవ్ సింగ్, జైవీర్ సింగ్, మహేంద్ర సింగ్‌కు కూడా జాకెట్లు ఇచ్చారు. యూపీలోని సుమారు 98 మంది ఇతర ముఖ్య నేతలకు ప్రత్యేకమైన భద్రతను కల్పించనున్నారు.

## హర్మూజ్‌పై ట్రంప్

# కొత్త మెలిక

మొదటిపేజీ తరువాయి

అయినా సరే ఇరాన్ మాత్రం వెరవడం లేదు. మరోసారి తమను భయపెట్టాలని చూస్తే విధ్వంసకరంగా బదులిస్తామని పేర్కొంది టెహ్రాన్. ఆరు నెలలకు పైగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభాం చూపిస్తోంది ఇరాన్ ? ఇజ్రాయేల్ ? అమెరికా యుద్ధం. అంత ర్జాతీయ జల రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు వదులు కునేందుకు సిద్ధంగా లేకపోవడం.. అమెరికా మాత్రం ఆ జలసంధిని తమ భూభాగంగా ప్రకటించడం తాజాగా మరింత ఉద్రిక్తతలకు ఆజ్యం పోశాయి.

## టారిఫ్‌లతోనే అమెరికా

# ధనిక దేశంగా మారింది

మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన టారిఫ్‌ల (సుంకాలు) విధానాన్ని బలంగా సమర్థించుకున్నారు. దిగుమతులపై విధించిన సుంకాల వల్లే అమెరికా అత్యంత ధనిక దేశంగా మారిందని, విదేశీ కంపెనీలు తమ తయారీ యూనిట్లను అమెరికాకు తరలించాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ కరోలినాలోని మిర్టిల్ బీచ్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ ర్యాలీలో ట్రంప్ ప్రసంగించారు. "నాకు అత్యంత ఇష్టమైన పదం టారిఫ్. ఆ పదాన్ని నేను ప్రేమిస్తున్నాను. అది మనల్ని విపరీతంగా ధనవంతుల్ని చేసింది" అని వ్యాఖ్యానించారు. సుంకాల విధానం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా, అమెరికన్లకు ఉద్యోగాలు కూడా లభిస్తున్నాయని ఆయన తెలిపారు. విదేశీ కార్ల తయారీ కంపెనీలకు తాను ఒకటే చెబుతున్నానని ట్రంప్ అన్నారు. "అమెరికాకు కార్లను ఎగుమతి చేయాలంటే 25 శాతం సుంకం కట్టాలి. అది సాధ్యం కాదంటే, ఇక్కడికే వచ్చి మీ కార్ల ఫ్యాక్టరీలను నిర్మించుకోవాలి. ఇప్పుడు సౌత్ కరోలినాలో అదే జరుగుతోంది" అని ఆయన వివరించారు. ఈ విధానం వల్ల దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ పెట్టుబడులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల అమెరికాలోకి సుమారు 19.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని ట్రంప్ తెలిపారు. దేశవ్యాప్తంగా వందల, వేల సంఖ్యలో ఫ్యాక్టరీలు నిర్మిస్తుండటంతో నిర్మాణ రంగంలో ఉద్యోగాలు భారీగా పెరిగాయని అన్నారు. నవంబర్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిస్తే తాను తెచ్చిన పన్ను, వాణిజ్య విధానాలు తలకిందులవుతాయని, పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల నియంత్రణ కొనసాగేందుకు తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

## ఫ్లోరైడ్ జిల్లాలకు

# వరంగా వెలిగొండ

మొదటిపేజీ తరువాయి

ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి నిమ్మల మాట్లాడారు. ఈ సందర్భంగా ఆగస్టు 31న వెలిగొండ టన్నెల్స్ నుంచి 10.5 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు సీఎం చంద్రబాబు విడుదల చేస్తారని మంత్రి నిమ్మల తెలిపారు. ప్రాజెక్టు కోసం భూములిచ్చిన త్యాగధనులకు పరిహారం ఇచ్చాకే నీళ్లు వదలాలని చంద్రబాబు చెప్పారన్నారు. ఈ మేరకు 40 రోజుల్లోనే మూడు దశల్లో రూ.760 కోట్లను వెలిగొండ నిర్వాసితులకు ఇచ్చామని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన రెండేళ్ల వ్యవధిలోనే ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వాసితులకు రూ.3 వేల కోట్లు పంపిణీ చేశామన్నారు. వెలిగొండలో అర్హత ఉన్న ఆఖరి నిర్వాసితుడి వరకు న్యాయం చేస్తామని మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు. ÷లిగొండ పనులు పూర్తి కాకుండానే వైఎస్ జగన్ నాడు ప్రాజెక్టును జాతికి అంకితం చేసి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేశారని నిమ్మల మండిపడ్డారు. ఈ సందర్భంగా మూడు దశాబ్దాల కలను సీఎం చంద్రబాబు నిజం చేస్తున్నారని ప్రశంసించారు. ఎల్-నినో వంటి క్లిష్ట సమయంలోనూ నల్లమల సాగర్‌కు 10.5 టీఎంసీల జలాలను తీసుకొస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వెలిగొండ నీళ్లతో ప్రకాశం జిల్లా సస్యశ్యామలం అవుతుందని మంత్రి ఆకాంక్షించారు. కాగా, ఈరోజు వెలిగొండ నిర్వాసితులకు రూ.250 కోట్లను మూడో విడత కింద సీఎం చంద్రబాబు విడుదల చేశారు.



ప్రజాసీమ

# సంపాదకీయం

## రూపాయి బియ్యంతో దళారుల దందా

ఉచిత రూపాయికే కిలో బియ్యం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పక్కదారి పడుతోంది. బియ్యం స్మార్ట్ కార్డులు అందచేసినా, చాలావరకు బియ్యం అక్కమంగా మార్కెట్‌కు తరలిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టన్నుల కొద్ది బియ్యం పోర్టులు దాటిపోయాయి. తెలంగాణలో కూడా అదే విధంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ తరలించి నయాదందా తెరతీసారు. ఎన్టీఆర్ హాయంలో పేదలకు బియ్యం అందించాలని కిలో రెండు రూపాయలకే పథకం తెచ్చారు. అది పలు రూపాంతరాలు చెంది. ఉమ్మడి ఎపిలో కిరణ్ కుమార్ రెడ్డి సిఎంగా ఉండగా కిలో రూపాయికే అందిస్తున్నారు. దీని ధరలు పెంచడానికి ప్రభుత్వాలు జంకుతున్నాయి. ఎక్కడ ఓటు బ్యాంక్ పోతుందో అన్న భయంలో పాలకులు ఉన్నారు. పేదవాడి కడుపు నింపాలనే సంకల్పంతో ప్రభుత్వాలు రూపాయి ఖర్చుకు వెనుకాడకుండా ఉచితంగా బియ్యం ఇస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ లబ్ది అక్రమార్కుల పాలిట 'కాసుల పంట'గా మారుతోంది. రూపాయి లేకపోయినా పేదవాడు ఆకలితో అలమటించకూడదని ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందిస్తుంటే, ఆ పథకం ఆశయం కాస్తా దారి మళ్లుతోంది. ఉచిత బియ్యం అర్హులైన పేదల కడుపు నింపాల్సింది పోయి, బ్లాక్ మార్కెట్ వ్యాపారుల జేబులు నింపుతుండటం తీవ్ర విచారకరం. తినడానికి ఇచ్చే బియ్యం.. గడప దాటక ముందే విక్రయం జరుగుతోంది. వందలకోటల బిసినెస్ దీనివెనక నడుస్తోంది. ఈ రోజుల్లో చాలా చోట్ల రేషన్ కార్డు ఉండి, రేషన్ బియ్యాన్ని ఆహారంగా వాడుకోని వర్గాలు దాన్ని ఒక అదనపు ఆదాయ మార్గంగా మార్చుకుంటున్నాయి. ప్రతి నెల లేదా మూడు నెలల కోటా పంపిణీ మొదలవగానే లబ్దిదారుల ఇళ్ల ముందే దళారులు ప్రత్యక్షమవుతున్నారు. ప్రభుత్వం అందించిన నాణ్యమైన బియ్యాన్ని ఇంట్లో ఉంచుకోవాల్సిన పేదలు, కేవలం ఐదు-పది రూపాయల ఆశకు లోనై వ్యాపారులకు అమ్మేస్తున్నారు. మరికొన్ని చోట్ల దందా ఇంకొంచెం ముందుకెళ్లింది. అసలు బియ్యం సంచులను ఇళ్లకు కూడా తీసుకెళ్లడం లేదు. షాపు వద్దకు వెళ్లి వేలిముద్ర వేసి, బియ్యాన్ని అక్కడ వదిలేసి, కిలోకు రూ.10 నుండి రూ.15 తీసుకుని వెళ్లిపోతున్నారు. ఈ విధంగా మిగిలిపోయిన బియ్యాన్ని రేషన్ డీలర్లు, దళారులు చీకటి పడగానే గోదాములకు, పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇంకొన్ని రేషన్ షాపుల్లో డీలర్లు స్థానిక హోటళ్లకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా.. బహిరంగ మార్కెట్లో వీటిని కేజీకి రూ.20 నుండి రూ.25 వరకు విక్రయిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారు. పేదవాడి ఆకలి తీర్చాలనే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం ఇక్కడ తీవ్రంగా నీరుగారిపోతోంది. ఈ దందాను అరికట్టేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు కఠినతరం చేసినా లాభం లేకుండా పోయింది. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే సన్నబియ్యాన్ని బయట మార్కెట్లో అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల అధికారులు హెచ్చరించడం షరామామూలుగా మారింది. దీంట్లో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపడం లేదు. దీంతో వ్యారం యధావిధిగా సాగుతోంది. చ్చరించారు. లబ్దిదారులు బియ్యం అమ్ముకున్నట్లు ఆధారాలతో సహా నిరూపణ అయితే వారి రేషన్ కార్డును శాశ్వతంగా రద్దు చేస్తారు. వరుసగా ఆరు నెలల పాటు రేషన్ సరుకులు తీసుకోని వారిని అనర్హులుగా గుర్తించి జాబితా నుంచి తొలగిస్తారు. ఆకస్మిక తనిఖీల్లో బియ్యం నిల్వల్లో తేడాలు వచ్చినా, రీసైక్లింగ్ దందాలో భాగస్వామ్యమైనా డీలర్ల లైసెన్సులను రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఉచితంగా అందిస్తున్న ఆహార ధాన్యాలను కేవలం ఆకలి తీర్చుకోవడానికే ఉపయోగించాలి. వ్యాపార వస్తువుగా మార్చి చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేసింది. ఇందులో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికీ రాబోయే 15 రోజుల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖను నేరుగా ప్రజల చెంతకు చేర్చాలనే తపనతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని తినలేక రీసైక్లింగ్‌కు తరలించే దుస్థితి ఉండేదని, దానిని మారుస్తూ దేశంలోనే తొలిసారిగా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.42 కోట్ల మంది పేదలు లబ్ది పొందుతున్నారు. గత పదేళ్లలో రేషన్ కార్డులు అందక ఇబ్బంది పడిన వారికి ఉపశమనం కలిగిస్తూ.. ప్రభుత్వం కొత్తగా 16 లక్షల కుటుంబాలను రేషన్ పరిధిలోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కుటుంబాలకు ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత అందుతోంది. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి కూడా ఈ కార్డులు ఎంతో కీలకం కానున్నాయి. అయితే ప్రభుత్వాలు కఠిన చర్యలు తసీఉకోనంత వరకు ఈ దందా ఆగదు. అక్రమంగా తరలింపు కూడా ఆతదని పాలకులు గుర్తించాలి.

# నేడు భారతదేశ జాతీయ అంతరిక్ష దినోత్సవం

### - చంద్రయాన్-3 ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన రోజు
### - ప్రపంచం మొత్తం భారత కీర్తిని పొగిడిన రోజు

( పెండ్యాల రామ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్, మంథని )

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చంద్రయాన్-3 మిషన్ ఆగస్టు 23, 2023న చంద్రుని ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్‌ను సురక్షితంగా మరియు సాఫ్ట్‌గా ల్యాండింగ్ చేసింది. దీనితో చంద్రునిపై దిగిన నాల్గవ దేశంగా మరియు చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో ల్యాండ్ అయిన మొదటి దేశంగా భారత్ అవతరించింది. సాఫ్ట్ ల్యాండింగ్ తరువాత ప్రజ్ఞాన్ రోవర్ విజయవంతంగా విస్తరణ జరిగింది. ల్యాండింగ్ సైట్‌కు 'శివశక్తి' పాయింట్ (స్టేటియో శివశక్తి) అని పేరు పెట్టారు. ఆగస్టు 23ని "జాతీయ అంతరిక్ష దినోత్సవం"గా ప్రకటించారు. భారతదేశం తన తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఆగస్టు 23, 2024న జరుపుకుంటున్నది. ఈ విజయాన్ని గుర్తించిన ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 23ని భారతదేశంలో "జాతీయ అంతరిక్ష దినోత్సవం"గా ప్రకటించారు. భారతదేశం అంతటా మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవం 23 ఆగస్టు 2024లో జరుపుకోబడింది. భారతదేశం యొక్క అంతరిక్ష యాత్రల విజయాలను ప్రదర్శించడానికి మరియు యువతను ప్రేరేపించడానికి భారత ప్రభుత్వం ఒక నెల రోజుల పాటు ప్రచారాన్ని ప్రారంభించింది. ఆగస్టు 23న జరుపుకునే 2025 జాతీయ అంతరిక్ష దినోత్సవం యొక్క థీమ్ " ఆర్యభట్ట నుండి గగన్‌యాన్ వరకు: ప్రాచీన జ్ఞానం నుండి అనంతమైన అవకాశాలు". సమాజం మరియు సాంకేతికతపై అంతరిక్ష పరిశోధన యొక్క గణనీయమైన ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. అంతరిక్ష పరిశోధనల్లో విశేషమైన కృషి చేసి భారత అంతరిక్ష పరిశోధన వ్యవస్థ ఆద్యుడు భారతదేశ ప్రభుత్వం చేత పద్మ భూషణ్, పద్మ విభూషణ్ బిరుదులచేత గౌరవించబడిన ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం అంబాలాల్ సారాభాయ్ ని స్మరించుకుంటూన్నాం. అంతరిక్ష పరిశోధనలో ప్రపంచదేశాలతో... పోటీపడుతూ... ప్రపంచంలో ఎన్నో దేశాలకు మన భారతదేశం నుండి అంతరిక్ష పరిశోధనలో సహాకారాలు అందిస్తూ... తక్కువ ఖర్చుతో... విజయవంతమైన పరిశోధనలు చేస్తూ... భారత కీర్తి పతాకాన్ని సగర్వంగా ఎగురవేస్తున్న మన భారతీయ శాస్త్రవేత్తలు అందరికీ శుభాకాంక్షలు.



# ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు

## - నేడు ఆయన జయంతి

(ప్రజా సీమ) :

ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఆయన1872 ఆగష్టు 23న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించాడు. సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు టంగుటూరి ప్రకాశం పంతులు. 1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాడు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు. 1921లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. 1921 అక్టోబర్ 29 న స్వరాజ్య అనే దినపత్రికను ప్రారంభించాడు. కొద్ది కాలంలోనే, ఈ పత్రిక మంచి ఆదరణ చూరగొన్నది. దీని తెలుగు, తమిళ సంచికలకు ప్రజలు ఎగబడ్డారు. 1928లో మద్రాసులో సైమన్ కమిషను బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని, తుపాకికి ఎదురు నిలిచి, కాల్చుమని సవాలు చేసాడు. ఆయన ధైర్యసాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు ఆయనకు ఆంధ్ర కేసరి అనే బిరుదునిచ్చి గౌరవించారు. 1937లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినపుడు, రాజాజీ మంత్రివర్గంలో ఆయన రెవిన్యూమంత్రి అయ్యాడు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు. 1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలలపాటు ఆ పదవిలో కొనసాగాడు. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాడు. స్వంతపార్టీలోని అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక, పార్టీ నుండి బయటకు వచ్చి, స్వంతంగా ప్రజాపార్టీని స్థాపించాడు. రాజకీయాలనుండి వైదొలిగినా, ప్రకాశం చురుకుగా రాష్ట్రమంతటా పర్యటించాడు. అలాంటి ఒక ఒంగోలు పర్యటనలో వడదెబ్బకు గురై, నీరసించి హైదరాబాదులో ఆసుపత్రిలో చేర్పించబడ్డాడు. అక్కడే ప్రకాశం 1957, మే 20న పరమపదించాడు.




## మంథని మున్సిపాలిటీ పరిధిలో చేయూత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

### -ఆగస్టు 30లోపు దరఖాస్తు చేసుకోవాలి
### -మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, కమిషనర్ ఎన్ మనోహర్

(ప్రజా సీమ) :

మంథని మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ రకాల చేయూత సామాజిక భద్రత పింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, కమిషనర్ ఎన్ మనోహర్ లు శనివారం తెలిపారు. చేయూత పింఛన్ పొందేందుకు అర్హత ఉన్న వారు ఆగస్టు 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని అలాగే అర్హులైన వారు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.దరఖాస్తుదారులు తమకు సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.మంథని మున్సిపాలిటీ పరిధిలో చేయూత పింఛన్‌కు అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పింఛన్ పొందని వారు ఆగస్టు 30లోపు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు




## నాల్గవ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా విద్యా విహారయాత్ర

### -చారిత్రాత్రిక సాంద్రెల్లి గుళ్లను సందర్శించిన విద్యార్థులు

(ప్రజా సీమ) ::

నాల్గవ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా విహారయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో గల చారిత్రాత్రిక సాంద్రెల్లి గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆ ఆలయాల చారిత్రక నేపథ్యం, ప్రాముఖ్యత, విశిష్టత గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం విద్యార్థులు తాడిచెర్ల ఓసి గనిని సందర్శించారు. గనుల ప్రాముఖ్యత, బొగ్గు ఉత్పత్తి, దేశ అభివృద్ధిలో గనుల పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గనిలో ఉపయోగించే డంపర్లు, షవల్స్ పనిచేసే విధానాన్ని విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించి ఆనందించారు. తదుపరి మానేరు బ్రిడ్జి వద్ద విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో వంట చేసుకుని, అందరూ కలిసి భోజనాలు చేశారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల ఆటలు ఆడి ఉత్సాహంగా, ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చరిత్ర, గనుల ప్రాధాన్యత, ప్రకృతి, సామాజిక జీవన విధానాలపై ప్రత్యక్ష అవగాహన కలిగింది. పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్చుకునేలా చేసిన ఈ నో బ్యాగ్ డే కార్యక్రమం విద్యార్థులకు ఎంతో విజ్ఞానదాయకంగా, ఆహ్లాదకరంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోసం శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.



ప్రజాసీమ

# భగవద్గీత బోధనలు విద్యార్థులకు మార్గదర్శకం

## సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర

**సిద్ధవటం (ప్రజా సీమ )**

సిద్ధవటంలోని శ్రీ నలంద స్కూల్లో శనివారం శ్రీ భగవద్గీత పఠనంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర హాజరై విద్యార్థులకు భగవద్గీత ప్రాముఖ్యతను వివరించారు. భగవద్గీతలోని బోధనలు ప్రతి ఒక్కరి జీవితానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్ననాటి నుంచే మంచి ఆలోచనలు, క్రమశిక్షణ, ఏకాగ్రత, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు.భగవద్గీతలో శ్రీకృష్ణుడు అందించిన సందేశాలను అర్థం చేసుకుని జీవితంలో ఆచరించడం ద్వారా మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మిక, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి మంచి అలవాట్లు, సత్ప్రవర్తన ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# మిట్స్ పౌండర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికి విశిష్ట గౌరవం






## - హెచ్.ఆర్ ఫ్యూచర్ బ్రిడ్జ్ సమ్మిట్-2026లో సెషన్ స్పీకరుగా అవకాశం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికు హెచ్.ఆర్ ఫ్యూచర్ బ్రిడ్జ్ సమ్మిట్- 2026లో అరుదైన గౌరవం లభించింది.విజయవాడలో శనివారం నిర్వహించిన సి.ఐ.ఐ హెచ్.ఆర్ ఫ్యూచర్ బ్రిడ్జ్ సమ్మిట్- 2026లో విద్యార్థులను ప్రతిభ గల విద్య మరియు పరిశ్రమల భవిష్యత్తుకు తీర్చిదిద్దడం అనే అంశంపై జరిగిన సెషన్ లో స్పీకర్ గా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలు,మారుతున్న ఉపాధి అవకాశాలకు అనుగుణంగా విద్యార్థులను అవసరమైన నైపుణ్యాలతో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు .విద్యార్థులు ఏ పరిశ్రమలోకి వెళ్లబోతున్నారు, ఆ పరిశ్రమకు కావలసిన నైపుణ్యాలు,వాటిపై స్పష్టత లేకుండా ఉన్నారని,విద్యాసంస్థలు భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ విద్యా విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులకు కొత్త నైపుణ్యాలపై అవగాహన కల్పించడం,ఆ నైపుణ్యాలకు తగ్గట్టుగా భవిష్యత్తుకు స్పష్టమైన దిశానిర్దేశం చేయడం అవసరమన్నారు.ప్రస్తుతం అధిక సంఖ్యలో విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగం వైపు ఆకర్షితులవు తున్నప్పటికీ, ఉపాధి అవకాశాలు ఆ రంగానికే పరిమితం కావని,రక్షణ ఉత్పత్తి, ఫార్మాస్యూటికల్స్, సెమీకండక్టర్ పరిశ్రమ,చిప్ డిజైన్,షిప్‌బిల్డింగ్, ఆయుధాల తయారీ,ఎలక్ట్రానిక్స్, అధునాతన తయారీ వంటి కొత్త రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. విద్యార్థులు ఇందుకు కావలసిన నైపుణ్యం కలిగి ఉండటం చాలా అవసరమన్నారు. విద్యార్థుల ప్రతిభ కొన్ని రంగాలకే పరిమితం కాకుండా దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన వివిధ రంగాలకు అవసరమైన నైపు ణ్యాలను పెంపొందిచు కోవాలన్నారు.పరిశ్రమల అభివృద్ధికి అనుగుణంగా విద్యా కోర్సులు, నైపుణ్య శిక్షణ,పరిశోధన,ఇంటర్న్‌షిప్‌లు మరియు పరిశ్రమల భాగస్వామ్యాలను రూపొందిం చాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ఇందుకు ప్రభుత్వాలు, పరిశ్రమలు మరియు విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని,తద్వారా భవిష్యత్ ఉపాధి సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగల మన్నారు.విద్యా సంస్థలు పట్టభద్రులను అందించడమే కాకుండా పరిశ్రమలకు అవసరమైన ప్రతిభను, నైపుణ్యాలతో కూడిన విద్యార్థులను వారికి సమకూర్చడం ఎంతైనా అవసర మన్నారు.ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్,మైక్రోసాఫ్ట్ యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ అకౌంట్ మేనేజర్ భాస్కర్ ష్రోత్రియ,ఐఈఎస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ వంగపండు మరియు తనుశ్రీ కౌశిక్ ఈ సెషన్ లో పాల్గొన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ

**సిద్ధవటం ప్రజా సీమ**

నూతన దంపతులను శుక్రవారం రాత్రి జనసేన, రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ, ఆశీర్వదించారు మండలంలోని బాకరాపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, నగేష్ నాయుడు కుమార్తె నాగ శ్వేత,, భార్గవ నాయుడు వివాహం సందర్భంగా దువ్వూరు మండలంలోని దేవాన్ని కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి నూతన దంపతులను ముత్యాల తలంబ్రాలతో ఆశీర్వదించారు నిండు నూరేళ్లు కలిసిమెలిసి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రతినిధి, దేరంగుల శ్రీకాంత్, టిడిపి వాణిజ్య విభాగపు కార్యదర్శి ఎన్నారై చంద్ర, ఏఎంసీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా, పసుపులేటి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు





# మిట్స్ పౌండర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికి విశిష్ట గౌరవం

## - హెచ్.ఆర్ ఫ్యూచర్ బ్రిడ్జ్ సమ్మిట్-2026లో సెషన్ స్పీకరుగా అవకాశం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికు హెచ్.ఆర్ ఫ్యూచర్ బ్రిడ్జ్ సమ్మిట్- 2026లో అరుదైన గౌరవం లభించింది.విజయవాడలో శనివారం నిర్వహించిన సి.ఐ.ఐ హెచ్.ఆర్ ఫ్యూచర్ బ్రిడ్జ్ సమ్మిట్- 2026లో విద్యార్థులను ప్రతిభ గల విద్య మరియు పరిశ్రమల భవిష్యత్తుకు తీర్చిదిద్దడం అనే అంశంపై జరిగిన సెషన్ లో స్పీకర్ గా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలు,మారుతున్న ఉపాధి అవకాశాలకు అనుగుణంగా విద్యార్థులను అవసరమైన నైపుణ్యాలతో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఏ పరిశ్రమలోకి వెళ్లబోతున్నారు,ఆ పరిశ్రమకు కావలసిన నైపుణ్యాలు,వాటిపై స్పష్టత లేకుండా ఉన్నారని,విద్యాసంస్థలు భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ విద్యా విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులకు కొత్త నైపుణ్యాలపై అవగాహన కల్పించడం,ఆ నైపుణ్యాలకు తగ్గట్టుగా భవిష్యత్తుకు స్పష్టమైన దిశానిర్దేశం చేయడం అవసరమన్నారు.ప్రస్తుతం అధిక సంఖ్యలో విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగం వైపు ఆకర్షితులవుతున్నప్పటికీ,ఉపాధి అవకాశాలు ఆ రంగానికే పరిమితం కావని, రక్షణ ఉత్పత్తి, ఫార్మాస్యూటికల్స్, సెమీకండక్టర్ పరిశ్రమ,చిప్ డిజైన్,షిప్‌బిల్డింగ్ ,ఆయు ధాల తయారీ,ఎలక్ట్రానిక్స్,అధునాతన తయారీ వంటి కొత్త రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. విద్యార్థులు ఇందుకు కావలసిన నైపుణ్యం కలిగి ఉండటం చాలా అవసరమన్నారు .విద్యార్థుల ప్రతిభ కొన్ని రంగాలకే పరిమితం కాకుండా దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన వివిధ రంగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందిచుకోవాలన్నారు. పరిశ్రమల అభివృద్ధికి అనుగుణంగా విద్యా కోర్సులు ,నైపుణ్య శిక్షణ,పరిశోధన, ఇంటర్న్‌షిప్‌లు మరియు పరిశ్రమల భాగస్వామ్యాలను రూపొందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందన్నారు .ఇందుకు ప్రభుత్వాలు,పరిశ్రమలు మరియు విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని,తద్వారా భవిష్యత్ ఉపాధి సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగల మన్నారు.విద్యా సంస్థలు పట్టభద్రులను అందించడమే కాకుండా పరిశ్రమలకు అవసరమైన ప్రతిభను,నైపుణ్యాలతో కూడిన విద్యార్థులను వారికి సమకూర్చడం ఎంతైనా అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్,మైక్రోసాఫ్ట్ యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ అకౌంట్ మేనేజర్ భాస్కర్ ష్రోత్రియ,ఐఈఎస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ వంగపండు మరియు తనుశ్రీ కౌశిక్ ఈ సెషన్ లో పాల్గొన్నారు.



# రాయలసీమ రైతులకు ద్రోహం చేస్తున్న కూటమి ప్రభుత్వం

## వైఎస్సార్‌సీపీ నేతలు

**ఖాజీపేట (ప్రజాసీమ)**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం లేదని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించారు. కరువు పరిస్థితులను ప్రచారం కోసం ఉపయోగించుకోవడం తప్ప రైతుల కోసం ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు.వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఐటీ విభాగం జాయింట్ సెక్రటరీ పాలకొలను లక్ష్మీనారాయణ రెడ్డి, వైఎస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి. రాఘవరెడ్డి మాట్లాడుతూ.. శ్రీశైలం ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ రాయలసీమలోని వెలుగోడు, బ్రహ్మసాగర్, సోమశిల, గండికోట, చిత్రావతి తదితర ప్రాజెక్టుల్లో తగినంత నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ రాయలసీమకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. శ్రీశైలం నుంచి దిగువ ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి రాయలసీమ రైతులను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# మిషన్ మార్చి--2027పై దృష్టి సారించాలి

## మ్యాథ్స్, సోషల్ సబ్జెక్టులపై ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు: పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని మండల విద్యాశాఖాధికారులు వెన్నా శ్రీనివాస్, వెంకట శివప్రసాద్ సూచించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మ్యాథ్స్, సోషల్ సబ్జెక్టులకు సంబంధించి స్కూల్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఒకరోజు సబ్జెక్ట్ శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందేలా బోధన సాగించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మార్చి--2027లో జరిగే ఎస్ఎస్‌సీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మిషన్ మార్చి--2027ను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. పాఠ్యాంశాల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారి కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వారికి అదనపు శిక్షణ అందిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆశాభి, సీఆర్ఎంటీ ఆకుల రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో వృషభాచలేశ్వరుడి తోమాల సేవ

## - మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, రాచినేని వేణుగోపాల్ సహకారంతో తోమాల సేవ

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక పాపాఘ్ననది ఒడ్డున వెలసిన శ్రీలక్ష్మి వృషభాచలేశ్వరుడి తోమాల సేవ భక్తీ శ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ ఇఓ కడప సుభాష్, ఛైర్మన్ పివి రమణ వెల్లడించారు. శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా అర్చకుడు హరిప్రవీణ్ నేతృత్వంలో పంచామృత అభిషేకం, అర్చన, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. వేంపల్లె మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైసీపీ నేత రాచినేని వేణుగోపాల్ ల సహకారంతో కర్ణాటక రాష్ట్రం నుంచి తెప్పించిన వివిధ రకాల పూల గజమాలలతో స్వామిని అలంకరించి తోమాల సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజర్ దొంతు సుమన్ సహకారంతో అన్నప్రసాదం పంపిణీ చేశారు.



ప్రజాసీమ

# కాకినాడ జీజీహెచ్‌లో అధునాతన క్యాన్సర్ చికిత్సా కేంద్రం









**రూ.36.6 కోట్లతో అత్యాధునిక లీనాక్ యంత్రం.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి ఫలితం**

**కాకినాడ జిల్లా(ప్రజా సీమ )**

కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో అధునాతన క్యాన్సర్ చికిత్సా కేంద్రం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రూ.36.6 కోట్ల వ్యయంతో అత్యాధునిక డ్యూయల్ ఎనర్జీ లీనియర్ యాక్సిలేటర్ (లా×చీూజ) యంత్రం మంజూరైంది. ఓఎన్‌జీసీ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ యంత్రం ఏర్పాటుకు అవసరమైన నిధులు సమకూరనున్నాయి. లీనాక్‌తో పాటు సీటీ సిమ్యులేటర్, హెచ్‌డీఆర్ బ్రాకీథెరపీ, డోసిమెట్రీ తదితర అత్యాధునిక పరికరాలను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు రూ.3.5 కోట్లతో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం కూడా త్వరలో అందుబాటులోకి రానుంది.

**తుది దశలో అధునాతన భవనం**

కాకినాడ జీజీహెచ్‌లో రెడ్‌క్రాస్ నిధులతో సుమారు రూ.7 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అధునాతన క్యాన్సర్ చికిత్సా భవనం నిర్మాణం తుది దశకు చేరుకుంది. రేడియోథెరపీ బంకర్ ఏర్పాటుకు పూణేలోని అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు అనుమతి లభించింది. ఈ బంకర్‌లోనే లీనాక్ యంత్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

**ఏడు జిల్లాల రోగులకు ప్రయోజనం**

ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్ క్యాన్సర్ రిఫరల్ కేంద్రంగా మాత్రమే సేవలందిస్తోంది. ఆధునిక ఆంకాలజీ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో రోగులు హైదరాబాద్, చెన్నై, విశాఖపట్నం వంటి నగరాలకు వెళ్లాల్సి వస్తోంది. కొత్త చికిత్సా కేంద్రం అందుబాటులోకి వస్తే కాకినాడతో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అనకాపల్లి, పోలవరం తదితర ప్రాంతాల క్యాన్సర్ రోగులకు అత్యాధునిక వైద్య సేవలు స్థానికంగానే అందనున్నాయి.

**నిపుణుల సేవలకు మరింత బలం**

జీజీహెచ్‌లో ప్రస్తుతం ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్, రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్‌తో పాటు 15 మంది జూనియర్ రెసిడెంట్లు సేవలందిస్తున్నారు. అత్యాధునిక యంత్ర పరికరాలు అందుబాటులోకి రావడంతో క్యాన్సర్ చికిత్సా విభాగం మరింత బలోపేతం కానుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ సహకారం లభించడంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. జీజీహెచ్‌కు లీనాక్ యంత్రం మంజూరు చేయడంతో పాటు ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతిపాదనకు సంపూర్ణ సహకారం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఒఎన్‌జీసీ ఛైర్మన్ అరుణ్ కుమార్ సింగ్, రెడ్‌క్రాస్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మెరుగైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అత్యాధునిక ఆరోగ్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# గండి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు

**ఖాజీపేట (ప్రజా సీమ )**

శ్రావణ మాసం రెండో శనివారం సందర్భంగా గండి ఆంజనేయ స్వామిని ఖాజీపేట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దుగ్గిరెడ్డి మురళీమోహన్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ డీబీ కొండారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఈడీ అధికారులు ఎన్ని విచారణలు చేపట్టినా కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు రావాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అవినాష్‌రెడ్డికి న్యాయం జరగాలని, ప్రజలకు మేలు కలగాలని ఆకాంక్షించారు.



# వెలుగులో అత్యంత వైభవంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

**- చిరంజీవి ప్రజా సేవాసమితి ఆధ్వర్యంలో అన్నవితరణ**

**మదనపల్లె (ప్రజా సీమ)**

: తెలుగు చలన చిత్ర సీమ లెజెండ్,సమాజ సేవకుడు,ప్రజా నాయకుడు,మెగాస్టార్ చిరంజీవి 71వ పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం మదనపల్లి చిరంజీవి ప్రజా సేవాసమితి రాయల్ బుక్ స్టాల్ సుధాకర్,సిటీఎం భాస్కర్,నక్కల దిన్నె శ్రీనివాసులు,దేవళం వీధి లక్ష్మణ మూర్తి మరియు అభిమాన సంఘం సభ్యులు వెలుగు ప్రత్యేక పాఠశాలకు విచ్చేసి వెలుగు సెక్రటరీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వెలుగు సెక్రటరీ యం.ఉదయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చిరంజీవి జన్మదినం సందర్భంగా చిరంజీవి ప్రజాసేవా సమితి సభ్యులు మా వెలుగు సంస్థకు విచ్చేసి దివ్యాంగులకు మరియు వృద్దులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసి మొమెంటోను అందజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సినీ రంగంలోనే కాకుండా సమాజ సేవా కార్యక్రమాల్లో నిజమైన హీరో చిరంజీవి అన్నారు.గతంలో బ్లడ్ బ్యాంక్ ను ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని సరఫరా చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.భవిష్యత్తులో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యాక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం సభ్యులు నక్కలదిన్నె శ్రీనివాసులు,సీటీఎం బాస్కర్,దేవళం వీధి లక్ష్మణమూర్తి వెలుగు సెక్రటరీ యం.ఉదయ మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది,దివ్యాంగులు,వృద్దులు పాల్గొన్నారు.






# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

**చిరంజీవి అభిమానుల రక్తదానం అన్నదానం, మొక్కల పంపిణీ**

**- హాజరైన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తాతంశెట్టి నాగేంద్ర ముక్క సాయి వికాస్ రెడ్డి**

**చిట్వేలి: ప్రజా సీమ**

తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం రాజుగుంటలో మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. రెండు రాష్ట్రాల సినీ డిస్ట్రిబ్యూటర్స్ కమిటీ ప్రముఖులు, నైజాం సీడెడ్ అధినేత, స్థానిక మాజీ ఎంపీటీసీ నానబాల నాగార్జున, టిడిపి నియోజకవర్గ నాయకులు, స్థానిక మాజీ సర్పంచ్ గుత్తి నరసింహులు, మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ మద్దూరి మన్మధ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారీ రక్తదాన శిబిరంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మండలంలోని వివిధ ప్రాంతాలతో పాటు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు, చిరంజీవి అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.రక్తదాన శిబిరంలో 58 మంది అభిమానులు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తిరుపతికి చెందిన విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తసేకరణ కార్యక్రమం నిర్వహించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ వారి సేవా స్ఫూర్తిని నిర్వాహకులు కొనియాడారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు.రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే సేవ చేయడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తమ వంతు బాధ్యతగా భావిస్తూ రక్తదాతలకు మొక్కలను అందజేశారు. గుండాలపల్లికి చెందిన పగడాల మణి ప్రసాద్ ఆధ్వర్యంలో 100 చెట్లను పంపిణీ చేశారు. రక్తదాతలను 'ప్రాణదాతలతో పాటు పర్యావరణ ప్రేమికులు'గా గుర్తిస్తూ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ తిరుపతి ప్రతినిధి ఎన్. హరికృష్ణ రక్తదాన శిబిరం నిర్వహణలో సహకరించారు. రక్తదానం, అన్నదానం, మొక్కల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలతో చిరంజీవి జన్మదిన వేడుకలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.చిరంజీవి అభిమానులు ప్రతి ఏడాది జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ సమాజానికి తమ వంతు సేవ చేయడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాతలకు, కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పగడాల చంద్రశేఖర్ ఎర్రజన్న గారి చలపతి సూర్యాల ధర్మయ్య ఉప్పలపాటి శివప్రసాద్ రాజు గాడి ఇంతియాజ్ గొబ్బిళ్ళ చంగల్ రాయుడు వరదన్న గారి ప్రసాద్ నార్జాల దాశరధి నల్లంశెట్టి యానాది ముద్ద పోలు సభాపతి తుపాకుల పెంచలయ్య బొంతల నాగేశ్వరరావు పురం సురేష్ మాదాసు శివ కంచర్ల సుధీర్ రెడ్డి పెద్దం గారి సాయి కావేరి అవినాష్ ఆనందల తేజ షేక్ రియాజ్ దొండ్ల వాగు మధు కొనిశెట్టి చక్రి దాది చంద్ర మహంకాళి నాగేంద్ర సువారపు హరిప్రసాద్ భూమా సుబ్రహ్మణ్యం కొండయ్యగారి పల్లి మనీ ఎన్నార్ లోక్నాథ్ నాన్న బాల లోక్నాథ్ మాదాసు రవి సుగవాసి శివశంకర్ ఎద్దుల జయచంద్ర నుల వంశీ మాదినేని రాజా పవన్ రాజు తోట శివప్రసాద్ ఆనందల సాయి చిరంజీవి అభిమానులు జనసేన నాయకులు పాల్గొన్నారు

# గండిక్షేత్రంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ

**వేంపల్లె ప్రజాసీమ:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో స్వచ్ఛఆంధ్రపై ఆలయ ఇఓ విశ్వనాథ్, ఛైర్మన్ వెంకటస్వామి లు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. శ్రావణమాస రెండో శనివారం ఉత్సవాలు జనసందోహంతో అత్యంత వైభవంగా కొనసాగాయి, తమ పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయిస్తామని, స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే రెండో శనివారం స్వామి వారి దర్శనార్థం దాదాపు 50 వేల మంది భక్తులు పోటెత్తారు. భక్తులకు స్నాన ఘట్టాలు, త్రాగునీరు, అన్నదానం, క్యూలైన్ తదితర ఏర్పాట్లను అధికారులు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదానంతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# రామిరెడ్డిగారిపల్లెలో సందడిగా సాగిన ఇంటింటికి తెలుగుదేశం





**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**- అపూర్వ స్వాగతం పలికిన టిడిపి నేత జెసిబి వేణు**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

కూటమి పాలనలో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారుతున్నాయని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.శనివారం పొన్నీటిపాళ్యం పంచాయతీ,రామిరెడ్డి గారిపల్లెలో తెలుగుదేశం నేత కొల్లె వేణు గోపాల్,పంచాయతీ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి కొల్లె రాహుల్,పంచాయతీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మాధవిల ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరుకాగా జెసిపి వేణు కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో సీఎం చంద్రబాబు పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు.సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలుతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుతోందన్నారు .త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం జెసిబి వేణు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రజలు ప్రశంసలను అందుకుంటున్నారని,ముఖ్యంగా పొన్నీటిపాళ్యం పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీలో అభివృద్ధి సరికొత్త పుంతలు తొక్కుతోం దన్నారు.ఆయన సారథ్యంలో నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని ధీమా వ్యక్తం చేశారు.అటువంటి నాయకుడు సారథ్యంలో పనిచేయ డానికి తామెంతో గర్వపడుతు న్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ టిడిపి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు జంగాల వెంకటరమణ,రైస్ మిల్ శశి కుమార్,బీదం గురునాథ్ యాదవ్,జి.వి నాయుడు ,ఈశ్వర్ నాయుడు,నయాజ్, ఖాదర్,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# కాక్రోచ్ జనతా పార్టీ బృందంపై భౌతిక దాడి ఖండనార్హం

- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:



కాక్రోచ్ జనతా పార్టీ బృందంపై బిజెపి శ్రేణులు భౌతిక దాడులు చేయడం ఖండనార్హం అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. స్కూల్ టీక్ కరో భాగంగా రాజస్థాన్ లోని జైపూర్ లో ఉన్న రాంపరా, కన్వార్ పురా గ్రామంలో సర్కార్ బడి తనిఖీలకు ఆ పార్టీ బృందం సభ్యులు, పార్టీ సహా వ్యవస్థాపకుడు అశుతోష్ రంకా పోయారన్నారు. స్థానిక బిజెపి నాయకులు వీరిపై దాడి చేయడం, చొక్కాలు చింపడం, వాహనాలను, మొబైల్ ఫోన్లు ధ్వంసం చేయడం, మహిళలపై బురదచల్లడం, అసభ్యంగా దూషించడం అమానుషం అన్నారు. బిజెపి నాయకుల అసహనం, అభద్రతా భావానికి ఈ దుశ్చర్య ఒక నిదర్శనమన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తులసిరెడ్డి వెల్లడించారు.

# ఘనంగా మెగాస్టార్ చిరు జన్మదిన వేడుకలు

- జనసేన నేత దాసరి రవిశంకర్

వేంపల్లె ప్రజాసీమ:

పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జనసేన సీనియర్ నేత దాసరి రవిశంకర్ అన్నారు. శనివారం చిరు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి సినిమా ఇండస్ట్రీలో మాత్రమే కాకుండా వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. సినిమా, సేవా, రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. రక్తదానం, నేత్రదాన కేంద్రాల ఏర్పాటుతో పాటు కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా ఆక్సిజన్ సిలిండర్లు అందించి ఎంతోమందికీ అండగా నిలిచారని కొనియాడారు. ఆయన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శణీయం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరలింగేశ్వర రెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి, గంగులయ్య, రామచంద్ర, నారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గండి అంజన్న సేవల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

వేంపల్లె ప్రజాసీమ:

శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీకీ చెందిన ఎన్ఎస్ఎస్ విధ్యార్థులు వివిధ సేవల్లో పాల్గొన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ అధికారులు తిరుపతి రెడ్డి, సత్యానంద రామ్ ఆధ్వర్యంలో భక్తులకు వివిధ రకాల సేవలను విధ్యార్థులు అందజేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో క్యూలైన్ లు క్రమబద్ధీకరణ, దర్శన సమయాల్లో వృధ్ధులకు, వికలాంగులకు సహాయ చేయడం, ప్రసాదం పంపిణీ, త్రాగునీరు అందించడం తదితర సేవల్లో ఎన్ఎస్ఎస్ విధ్యార్థులు చురుగ్గా పాల్గొని సేవలు అందించారు. వీరి పట్ల డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్, పరిపాలన అధికారి డా.రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే విధ్యార్థి దశలోనే సేవలు అందించే గుణాన్ని ఏర్పచుకోవాలని కొనియాడారు.




# ఆదిత్య కళాశాలలో ఎకోబ్రెయిన్స్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు

- 15 మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్,ఉద్యోగ అవకాశాలు
- అభినందించిన కళాశాల యాజమాన్యం

మదనపల్లె (ప్రజా సీమ) :

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మదనపల్లెకు చెందిన 15 మంది విద్యార్థులు బెంగళూరుకు చెందిన ఎకోబ్రెయిన్స్ సంస్థ శనివారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఇంటర్న్‌షిప్‌లకు మరియు ఉద్యోగం కొరకు ఎంపికయ్యారు.ఇంటర్న్‌షిప్ కాలంలో విద్యార్థుల ప్రతిభ,పనితీరు ఆధారంగా అనంతరం సంవత్సరానికి రూ.4 లక్షల నుంచి రూ.18 లక్షల వరకు సీటీసీతో ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందని కళాశాల వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయాన్ని అభినందిస్తూ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా మరిన్ని ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడుఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ,భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థల్లో విద్యార్థులు ఉద్యోగాలు, ఇంటర్న్‌షిప్‌లు సాధించాలని ఆకాంక్షించారు.ఈ విజయానికి సహకరించిన కళాశాల యాజమాన్యం,డైరెక్టర్,ప్రిన్సిపాల్, డీన్లు,ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు,విభాగాధిపతులు,అన్నివిభాగాల అధ్యాపకులు,ప్లేస్‌మెంట్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు మరియు స్టూడెంట్ ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్లకు కళాశాల ప్లేస్‌మెంట్ విభాగం కృతజ్ఞతలు తెలిపింది.ఎంపికైన 15 మంది విద్యార్థులకు కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు అభినందనలు తెలియజేసి,వారి భవిష్యత్ విద్యా,వృత్తి జీవితాలు విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.




# సమ్మర్ స్టోరేజీపై నిసార్ అహమ్మద్ వ్యాఖ్యలు అర్ధరహితం

- ప్రజల దాహార్తిని తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- డిఎస్సీ,ఎపీపీఎస్సీకి తేడా తెలియని మాజీ సీఎం జగన్
- తెలుగుదేశం సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్ విమర్శలు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె పట్టణ ప్రజల దాహార్తిని చేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని 2019-2024 మద్య చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు రూపాయి విదల్చని మీరా మాట్లాడేదంటూ టీడీపీ సీనియర్ నాయకులు ఆర్‌జే.వెంకటేష్ సూటిగా ప్రశ్నించారు.శనివారం నిమ్మనపల్లె కూడలి టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శివకృష్ణ,రాజన్న,లోకేష్,రాంబాబు,ప్రకాష్, మల్లికార్జున కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్‌జే వెంకటేష్ మాట్లాడుతూ మదనపల్లె దాహార్తిని తీర్చడానికి చిప్పిలి,గుట్టకాడపల్లి,సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది నాటి తెలుగుదేశం ప్రభుత్వమేనని,2006 సంవత్సరంలో రూ.20 కోట్ల విడుదల చేయడం జరిగిందని తెలిపారు.కేవలం స్పీల్ వే పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని,అయితే తరువాత ఏర్పడిన ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు.2019-2024 మధ్య వైసిపి ప్రభుత్వంలో ఒక్క రూపాయి అయిన మీరు ఖర్చు పెట్టారా అని నిలదీశారు.నిజానికి ఇక్కడ జరిగింది,క్విడ్ కో ప్రో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు పూర్తి కాకుండానే విశాఖపట్నంకు చెందిన విజయ సాయి రెడ్డి బంధువుకు కాంట్రాక్టు ఇచ్చి 20 శాతం కమీషన్ తీసుకుని అనవసరంగా పైప్ లైన్ వేశారని ధ్వజమెత్తారు.కేవలం మొబైలైజషన్ అడ్వాన్స్ కోసం పెద్దపెద్ద పైపు చేశారని ఆరోపించారు.ఇది కేవలం రాజశేఖరరెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు.మీరు ఏమైనా చేశారంటే ఎంపి ఫండ్ తో చిప్పిలికి నీరు రాకుండా రిటనింగ్ వాల్ మాత్రమే కట్టారు.అయితే మీ నాయకులది ఇంకో ఘనత వుందన్నారు.చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిండితే దాని బ్యాక్ వాటర్ తమ వ్యవసాయ భూములలోకి రాకుండా మరవలు తెగ్గొట్టిన ఘనత కూడా మీ నాయకులు చేశారని గుర్తుచేశారు.మీ మీద గొప్ప నమ్మకం వుంది,మీరు పర్సెంటేజీలు తీసుకోలేదని అన్నారు.నిస్సార్ అహ్మద్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని సూచించారు.అదేవిధంగా డిఎస్సీ,ఏపీపీఎస్సీకి తేడా తెలియని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం దురదృష్టకరమన్నారు.ఇకనైనా మాట్లాడే ముందు జరిగింది ఏమిటో తెలుసుకోవడం మంచిదని హితవు పలికారు.రెండు లక్షల జనాభా కలిగిన మదనపల్లె దాహార్తిని తీర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా త్వరలోనే పనులు పూర్తి చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.



# కనుమలో గంగమ్మ ఆలయ చైర్మన్‌గా ప్రమాణం చేసిన గుట్ట వెంకటరమణ

- హాజరైన కూటమి పార్టీల అతిరథ మహారధులు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె పట్టణం,పుంగనూరు రోడ్డులో గల కనుమలోని శ్రీ గంగమ్మ ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా గుట్ట వెంకటరమణ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీడీపీ,జనసేన,బీజేపీ కూటమికి చెందిన నాయకులు,కార్యకర్తలు,ఆలయ భక్తులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్,టీడీపీ సీనియర్ నాయకులు బాబు రెడ్డి,జనసేన పార్టీ రాయలసీమ కో- కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరితో కలిసి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు.అలాగే మార్కెట్ యార్డు చైర్మన్ జంగాల శివరాం రాయల్,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గంగమ్మ ఆలయ చైర్మన్‌గా గుట్ట వెంకటరమణ బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమన్నారు.ఆలయ అభివృద్ధితోపాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.అందరి సహకారంతో ఆలయ ఆధ్యాత్మిక ప్రాధాన్యతను మరింత పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.నూతన చైర్మన్ గుట్ట వెంకటరమణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి,భక్తుల సౌకర్యాల కల్పనకు తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.అందరి సహకారంతో గంగమ్మ ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అరుణ్ తేజ్,వాల్మీకి డైరెక్టర్ ప్రభాకర్,దొరస్వామి నాయుడు,యుగంధర్,పార్థ,విక్రమ్,కార్తీక్, ఆకుల రామ్మూర్తి,గుట్ట హరీష్,చిన్న రెడ్డప్ప,రవి,ఆలయ కమిటీ సభ్యులు ,కూటమి నాయకులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.



# నవ దంపతులను ఆశీర్వదించిన పత్రికా ప్రతినిధులు

కడప/దువ్వూరు, ఆగస్టు 22 (ప్రజా సీమ):

దువ్వూరులోని దేవాన్ని కన్వెన్షన్ సెంటర్ కళ్యాణ మండపంలో శనివారం జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులను పలువురు పత్రికా ప్రతినిధులు ఘనంగా ఆశీర్వదించారు. వివాహ మహోత్సవం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు, పాత్రికేయుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరిగింది. కడప జిల్లా సిద్ధవటం మండలం బాకరాపేట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, అక్షర సందేశం మాసపత్రిక ఎడిటర్ నాగేష్ నాయుడు కుమార్తె నాగ శ్వేత వివాహం భార్గవ నాయుడుతో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు జిల్లా నలుమూలల నుంచి పత్రికా రంగానికి చెందిన పలువురు ప్రతినిధులు హాజరై నూతన దంపతులను ఆత్మీయంగా ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో సంప్రదాయబద్ధంగా నూతన వధూవరులపై ముత్యాల తలంబ్రాలు వేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. నూతన దంపతులు పరస్పర అవగాహనతో, ప్రేమానురాగాలతో కలిసిమెలిసి జీవిస్తూ నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని పాత్రికేయులు మనస్ఫూర్తిగా దీవించారు. ఈ సందర్భంగా నాగేష్ నాయుడు కుటుంబ సభ్యులను పత్రికా ప్రతినిధులు అభినందించారు. కుమార్తె వివాహ వేడుకకు పెద్ద సంఖ్యలో ఆత్మీయులు, పాత్రికేయ మిత్రులు హాజరై శుభాకాంక్షలు తెలియజేయడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వివాహ వేడుకకు వచ్చిన అతిథులతో కళ్యాణ మండపం సందడిగా మారింది. వివాహ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా అధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు, తాజావార్త తెలుగు దినపత్రిక ఎడిటర్ మామిడి యల్లారెడ్డి, అక్షర సైన్యం మాసపత్రిక ఎడిటర్ రామప్రతాపరెడ్డి, యువదర్శిని దినపత్రిక కడప జిల్లా ఇన్‌చార్జ్ వల్లూరు మల్లికార్జునరావు, ప్రతినిత్యం దినపత్రిక బ్యూరో భరత్ భూషణ్ రెడ్డి తదితర పత్రికా ప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతుల జీవితంలో ఈ వివాహ వేడుక మరపురాని మధుర జ్ఞాపకంగా నిలవాలని, వారి కుటుంబ జీవితం సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు ఆకాంక్షించారు.



# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

పెనగలూరు (ప్రజాసీమ ):

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పెనగలూరు మండలం సింగనమల పంచాయతీలో “రెండేళ్ల అభివృద్ధి -- నమ్మకం -- సంక్షేమం” కార్యక్రమాన్ని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించామని ఆయన తెలిపారు



ప్రజాసీమ

# పైప్‌లైన్‌కు గేటు వాల్వు ఏర్పాటు చేయాలి..

## మాజీ జడ్పీటీసీ గోవిందు రెడ్డి.

**ఖాజీపేట (ప్రజా సీమ )**

బ్రహ్మంసాగర్ నుంచి నాగసానపల్లె మీదుగా కడపకు జరుగుతున్న తాగునీటి పైప్‌లైన్ పనుల్లో భాగంగా నాగసానపల్లె--జయరాంపేట సమీపంలోని పెద్దవంక వద్ద గేటు వాల్వు ఏర్పాటు చేయాలని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఇ.గోవిందరెడ్డి కోరారు.తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలోని ఈ పైప్‌లైన్ ఖాజీపేట, మైదుకూరుమండలాల్లోని పలు గ్రామాల పొలాల మీదుగా వెళ్తున్నందున, గేటు వాల్వు ఏర్పాటు చేస్తే సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడు తుందని తెలిపారు. జయరాంపేట, నాగసానపల్లె, జి.వి.సత్రం, సోమయాజులపల్లె, ముత్తరాయపల్లె, దంకానుపల్లె, నడింపల్లితో పాటు మల్లాయపల్లె, బోయపల్లె, వెంకట రామపురం, ఆంజనేయకొట్టాల, పుల్లూరు, అగ్రహారం, ఖాజీపేట, సరంకాన్‌పేట, కోటిలింగాయపల్లె, సుంకేసుల, రావులపల్లె, పిచ్చివాటిపల్లె, కుమ్మవారిపల్లె తదితర గ్రామాలకు ఈ వాల్వు ద్వారా నీటి సౌకర్యం కల్పించే అవకాశం ఉందన్నారు.మార్చి నుంచి జూన్ వరకు నాలుగు నెలలపాటు నెలకు 10 రోజుల చొప్పున గేటు వాల్వు ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. వాల్వుకు తగిన రక్షణ కల్పించడంతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం రెండు మండలాల్లోని రైతులు సాగునీరు లేక, ప్రజలు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ స్పందించి సమగ్రంగా పరిశీలించి రెండు మండలాల నీటి అవసరాలను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని గోవిందరెడ్డి కోరారు.



# యోగాస్పోర్ట్స్ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక

**వేంపల్లె ప్రజాసీమ:**



జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రాచవీటి మారన్న ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆ మేరకు యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అవినాష్, రాయలసీమ యోగా స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి మనోహర్‌రెడ్డి లు వెల్లడ. మారన్న ఎంపికపై జిల్లా అధ్యక్షుడు మారం శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి తేజ, జాయింట్ సెక్రటరీ షఫీ, ఈసీ సభ్యులు శ్రీరాములు రెడ్డి, రాజు అభినందనలు తెలియజేశారు. రాచవీటి మారన్న గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో 34 ఏళ్లపాటు ఉద్యోగిగా సేవలందించి, ఇటీవల జూనియర్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ పొందారు. ఆయన జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల యోగా గురువులు, క్రీడాకారులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

# సెప్టెంబర్ 1న చలో ఢిల్లీని జయప్రదం చేయండి:

## సీపీఐ నాయకుడు సాకా రామకృష్ణ

**పిఠాపురం:(ప్రజా సీమ )**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ "పద్లావ్ జారూరీ హై -- మార్పు కావాలి" నినాదంతో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ నాయకుడు సాకా రామకృష్ణ పిలుపునిచ్చారు. పిఠాపురంలో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో అమలవుతున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలతో సమాజంలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, 12వ పీఆర్‌సీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించడంలో, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. దేశంలో మార్పు అత్యవసరమని, ఆ మార్పు కోసం సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజలు, కార్మికులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విరామం లేని ప్రజా పోరాటాలను కొనసాగిస్తున్న సీపీఐ పార్టీకి ప్రజలు భారీగా విరాళాలు అందించి ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెక్కా అప్పలకొండ, బంగారు కన్నయ్య, వీర నాగు, డి. అశోక్, గూడుపు సత్యవతి, ఏడిది మారుతి, యర్రవరపు పద్మ, ధనాల రాఘవ, ఎర్రంశెట్టి సూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# పీలేరు నియోజకవర్గ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

## గౌరవాధ్యక్షుడిగా నంద్యాల నాగరాజు.. అధ్యక్షుడిగా మేడసాని రవి నాయుడు

**పీలేరు ప్రజాసీమ :**



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) పీలేరు నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పీలేరు పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో నిర్వహించిన మీడియా మిత్రుల సమావేశంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వార్త దినపత్రిక ఇన్‌చార్జ్ నంద్యాల నాగరాజును నియోజకవర్గ గౌరవాధ్యక్షుడిగా, మేడసాని రవి నాయుడును అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి మనోహర, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పుట్టా శ్రీనాథ్, కోశాధికారిగా వి. తులసి కృష్ణను ఎంపిక చేశారు.ఉపాధ్యక్షులుగా తిరుమలయ్య, ఆఫీజుల్లా, చిన్న మునిరెడ్డి, కార్యదర్శులుగా ఈశ్వర్ గౌడ్, రఘునాథ్, సంయుక్త కార్యదర్శులుగా శివకుమార్, దుబ్బా రామ్మోహన్, నయీమ్ భాషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన గౌరవాధ్యక్షుడు నంద్యాల నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు, వారి సంక్షేమానికి కృషి చేయడంతో పాటు పీలేరు నియోజకవర్గంలోని పాత్రికేయులందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం అందరినీ కలుపుకుని పనిచేస్తానని పేర్కొన్నారు.నూతన కార్యవర్గం ఏర్పాటుతో పీలేరు నియోజకవర్గంలో జర్నలిస్టుల ఐక్యత మరింత బలోపేతం అవుతుందని పలువురు మీడియా ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

# జనసేన గొల్లప్రోలు మండల అధ్యక్షులు -జ్యోతుల శ్రీనివాస్ సేవా సంకల్పం

## పిఠాపురంలో డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం - 211 వ వారంలోకి

**పిఠాపురం (ప్రజా సీమ )**

ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టడమే నిజమైన మానవత్వం" అనే నినాదంతో ప్రతీ శనివారం పిఠాపురం పశువుల సంత ప్రాంగణం లో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం విజయవంతంగా 211వ వారంలోకి అడుగుపెట్టింది. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో, అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ మహోన్నత అన్నదాన సంప్రదాయాన్ని ఆదర్శంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు.గొల్లప్రోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ జ్యోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ అన్నసదుపాయ కార్యక్రమం ప్రతి వారం అత్యంత శ్రద్ధతో, ఆప్యాయతతో జరుగుతోంది. వారాలు మారుతున్నా, రోజులు గడుస్తున్నా ఆకలితో ఉన్న వారి కడుపు నింపాలనే సేవా సంకల్పం ఏమాత్రం తగ్గకుండా ఈ సేవా ప్రస్థానం సాగుతుండటం విశేషం.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, సమాజంలో నిరుపేదలకు అండగా నిలవడమే ధ్యేయంగా ఈ కేంద్రాన్ని నడుపుతున్నామని తెలిపారు. "అన్నదానం మహాదానం" అనే మాటకు నిజమైన అర్థాన్ని ఇస్తూ, ప్రతి వారం ఇక్కడ నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సేవలను ఇలాగే నిరంతరం కొనసాగిస్తామని శ్రీనివాస్ అభిమానులు వెల్లడించారు.




# కాకినాడలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

## కటౌట్ ఆవిష్కరణ.. 'కాకా' ప్రత్యేక గ్లింప్సెస్ వీక్షణ

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

కాకినాడ: పద్మవిభూషణ్ డా. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు కాకినాడ భానుగుడి జంక్షన్‌లోని పద్మప్రియ థియేటర్ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. మెగా యూత్ ఫోర్స్ అసోసియేషన్ సభ్యులు వెలగ వెంకటేష్, అయినవెల్లి రాణా, గరగ రామ్ (రామ్ లక్ష్మణ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌడా చైర్మన్ తలాటం సత్య, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్‌తో కలిసి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి కటౌట్‌ను ఆవిష్కరించారు. అనంతరం పద్మప్రియ థియేటర్‌లో 'కాకా' చిత్రం ప్రత్యేక గ్లింప్సెస్‌ను వీక్షించారు. మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కూటమి నాయకులు తుమ్మలపల్లి చందు, వల్లూరి రాజా, ర్యాలి సతీష్, తాటికాయల వీరబాబు, అద్దంకి వీరబాబు, తేజ, శాండీ, సునీల్, తోటకూర సతీష్, రమణ, కర్ని శ్రీనివాస్ (ఏటీఎం), యలమంచిలి భాస్కర్ రావు, కనపర్తి చిన్న, తోట వేణు, వసంత గోపాల్, పుప్పాల గోవిందరాజులు తదితరులు, కూటమి శ్రేణులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.






# కొలువుదీరిన కనుమలో గంగమ్మ ఆలయ నూతన కమిటీ

## - ముఖ్య అతిథిగా హాజరైన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె - పుంగనూరు బైపాస్ రోడ్డు కనుమలో గంగమ్మ ఆలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కూటమి పార్టీల నాయకులతో కలసి ఎమ్మెల్యే యం.షాజహాన్ భాషా హాజరై ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మ ఆలయం మరింత అభివృద్ధి చెందడానికి అందరం కలసి కట్టుగా పని చేద్దామని పిలుపు నిచ్చారు.అమ్మవారి ఆశీస్సులతో నియోజక వర్గం అభివృద్ధి చెందడంతోపాటు మంచి వర్షాలు కురిసి ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ కమిటీ చైర్మన్ జి.వెంకటరమణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మనుగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు,కూటమి పార్టీ నాయకులకు,ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో భక్తుల మనోభావాలను గౌరవిస్తూ,అమ్మవారిని భక్తులు దర్శించుకోవడానికి మెరుగైన వసతి సౌకర్యాలను కమిటీ సభ్యులతో కలసి ఏర్పాటు చేయడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,నూతన ఆలయ కమిటీ సభ్యులు,కూటమి పార్టీల నాయకులు,అమ్మవారి భక్తులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు





# ప్రవీణ్ రాయల్ నివాసంలో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం

## - హాజరైన రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలో తెలుగు యువత యువ నాయకుడు ప్రవీణ్ రాయల్ నివాసంలో శనివారం శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను,సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు.యువత సేవా కార్యక్రమాలతోపాటు సాంస్కృతిక,ఆధ్యాత్మిక విలువలను కాపాడుతూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు యువత నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.ప్రవీణ్ రాయల్ కుటుంబ సభ్యులు శ్రీరామ్ చినబాబుకు ఘనస్వాగతం పలికారు.వ్రతంలో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు,ప్రముఖులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాలగిరి దొరస్వామి నాయుడు,మెహబూబ్ ఖాన్,జయరాం,శ్రీనివాసులు,చంద్ర,రెడ్డిశేఖర్,భాను,నవీన్ అలాగే ప్రత్యేక పూజలు,భక్తుల ప్రార్థనలతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిసింది.



# పద్మశాలి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా లీలా కృష్ణయ్య నియామకం

**సిద్ధవటం, (ప్రజా సీమ )**

రాజంపేట నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా సిద్ధవటం మండల వాసి నియామకం అయ్యారు మండలంలోని కొత్త మాధవరం, 1,2,3, వార్డ్ నందు నివాసం ఉన్న లీలా కృష్ణయ్యను పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు మాస కోదండరాం ఎంపిక చేపట్టారు ఈ సందర్భంగా పద్మశాలి సంక్షేమ సంఘం రాజంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు లీలా కృష్ణయ్య తన నివాసంలో శనివారం మాట్లాడుతూ విద్యా ఉద్యోగ సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో పద్మశాలీలను చైతన్య పరచుటకు కృషి చేస్తానని తెలిపారు పద్మశాలీల సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరి సమస్యల పట్ల కృషి చేస్తానని తెలిపారు నా మీద నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా ఎంపిక చేయడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు కాలువ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు



# రాకా సినిమా కోసం ప్రత్యేక ప్రపంచం సృష్టి

## సినిమా షూటింగ్‌ను సందర్శించిన మంచు లక్ష్మి



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రాకా' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అట్లీ తన గత చిత్రాలకు భిన్నంగా ఈసారి సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌ను ఎంచుకోవడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటికే అల్లు అర్జున్ లుక్, అట్లీ మేకింగ్ స్టైల్ గురించి రకరకాల వార్తలు వైరల్ అవుతుండగా.. తాజాగా నటి మంచు లక్ష్మి చేసిన కామెంట్స్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ఇటీవల మంచు లక్ష్మి 'రాకా' షూటింగ్ జరుగుతున్న సెట్స్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. అక్కడ జరుగుతున్న చిత్రీకరణను చూసి తాను ఆశ్చర్యపోయానని ఆమె చెప్పుకొచ్చారు. ముఖ్యంగా సినిమా కోసం సృష్టించిన ప్రపంచం, భారీ సెట్స్, విజువల్ ఎలిమెంట్స్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఇప్పటివరకు తాను చూడని ఒక కొత్త ప్రపంచాన్ని అక్కడ చూశానని మంచు లక్ష్మి పేర్కొన్నారు. సినిమాలో భాగంగా కనిపించే కొన్ని జీవులు, ప్రాణుల డిజైన్లు కూడా తనను ఆశ్చర్యానికి గురిచేశాయని ఆమె వెల్లడించారు. దీంతో 'రాకా' సాధారణ యాక్షన్ సినిమా కాదనే విషయం మరింత స్పష్టమవుతోందనే చర్చ మొదలైంది. 'రాకా'ను సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంచు లక్ష్మి చేసిన వ్యాఖ్యలు సినిమాలోని ప్రపంచం ఎలా ఉండబోతుందనే ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కొత్త తరహా విజువల్స్, భారీ యాక్షన్ సీక్వెన్సులు, ఊహకు అందని క్రియేచర్స్‌తో దర్శకుడు అట్లీ ఒక ప్రత్యేకమైన ప్రపంచాన్ని సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో 'పుష్ప' సినిమాతో సొంతం చేసుకున్న క్రేజ్‌కు తగ్గట్టుగానే ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్కేల్‌లో రూపొందించేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అల్లు అర్జున్, అట్లీ కలిసి ఎలాంటి విజువల్ వండర్‌ను సృష్టించబోతున్నారో తెలియాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం మాత్రం మంచు లక్ష్మి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ 'రాకా'పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళు‌తున్నాయి.

# నా అన్నయ్యే నా ఏకైక హీరో



తెలుగు చిత్రసీమకు మెగాస్టార్‌గా కోట్లాది అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రత్యేక రోజున జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన అన్నయ్య చిరంజీవితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ హృదయాన్ని హత్తుకునే ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. చిన్ననాటి నుంచి చిరంజీవి తనకు కేవలం అన్నయ్య మాత్రమే కాదని, ఎప్పటికీ తన హీరోనే అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. చిరంజీవి కళాశాల చదువుల కోసం నర్సాపూర్ వెళ్లిన రోజులను గుర్తు చేసుకుంటూ, వేసవి సెలవుల్లో ఆయన ఇంటికి రావడం తమ కుటుంబానికి పండగలా ఉండేదని తెలిపారు. తిరిగి చదువుల కోసం వెళ్లిపోయినప్పుడు ఇంట్లో ఒక వెలితి కనిపించేదని, ఆయన తిరిగి వచ్చే వరకు ఆ ఆనందం ఉండేది కాదని భావోద్వేగంగా రాశారు. తన పాఠశాల రోజుల నుంచే అన్నయ్యపై తనకు ఎంతో గర్వం ఉండేదని పవన్ తెలిపారు. చిరంజీవి ఇంకా హీరో కాకముందే తన దృష్టిలో ఆయన హీరో అని చెప్పారు. పొడవాటి జుట్టు, బెల్‌బాటమ్ ప్యాంట్, కళ్లద్దాలు ధరించి తమ తండ్రి బుల్లెట్ బైక్ నడుపుతూ కనిపించే చిరంజీవిని చూసిన క్షణాలు ఇప్పటికీ మర్చిపోలేనివని పేర్కొన్నారు. చిరంజీవి తన కెరీర్ తొలినాళ్లలో సింగపూర్ పర్యటనకు వెళ్లి వచ్చిన సందర్భంగా తమ కోసం తెచ్చిన బహుమతులను కూడా పవన్ గుర్తు చేసుకున్నారు. పెద్ద నీలిరంగు బ్యాగ్‌లో తన కోసం తీసుకొచ్చిన చిన్న లెగో హెలికాప్టర్, రిమోట్ కార్లు, రేసింగ్ ట్రాక్, కామిక్స్, మ్యూజిక్ టేపులు, టేప్ రికార్డర్, పెర్ఫ్యూమ్‌లు వంటి బహుమతులు తన చిన్ననాటి జ్ఞాపకాలలో ప్రత్యేకంగా నిలిచిపోయాయని చెప్పారు. చిరంజీవి ఎప్పుడూ తమ ఇంటికి ఆనందాన్ని, చిరునవ్వులను తీసుకొచ్చేవారని తెలిపారు.

# అమ్మే నా ప్రపంచం.. దర్శకుడిగా మారుతున్న



తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ప్రస్తుతం తన తొలి సినిమా 'సిగ్మా' ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. సందీప్ కిషన్ హీరోగా, లైకా ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంతో ఆయన దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలలో జేసన్ సంజయ్ తన కుటుంబానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన తల్లిదండ్రులు, సోదరితో ఉన్న అనుబంధం గురించి ఆయన చాలా ఓపెన్‌గా మాట్లాడారు. తన జీవితంలో అమ్మ సంగీత పాత్ర ఎంత ముఖ్యమైనదో చెబుతూ జేసన్ భావోద్వేగానికి గురయ్యారు. "మా అమ్మ నా జీవితంలో అతిపెద్ద పిల్లర్. ఆమె రోజులో 24 గంటలూ నన్ను, మా చెల్లెలి గురించే ఆలోచిస్తూ ఉంటుంది. ఒకరోజు నేను ఆమెకు ఫోన్ చేయడం మర్చిపోతే చాలు, వెంటనే ఆమె నాకు రీచ్‌అవుట్ అయి 'ఈరోజు ఏం జరిగింది? అంతా బానే ఉందా?' అని ఆరా తీస్తుంది" అంటూ అమ్మ ప్రేమ గురించి చెప్పుకొచ్చారు. అలాగే తన తల్లిదండ్రుల గురించి మాట్లాడుతూ.. అమ్మ, నాన్నల దగ్గర కొన్ని విషయాలు పంచుకోవడానికి తాను కొంచెం భయపడతానని, ఎందుకంటే ఆ తరహా ఫ్రీ స్పేస్ వాళ్ళు తనకు చిన్నప్పుడు ఇవ్వలేదని నవ్వుతూ చెప్పారు. అయితే పేరెంట్స్‌తో చెప్పలేని ఎన్నో విషయాలను తాను తన సోదరితో మాత్రమే పూర్తిగా పంచుకుంటానని, ఆమె తన బెస్ట్ కాన్ఫిడెంట్ అని వెల్లడించారు.

### వివాహబంధంతో ఒక్కటైన

# అర్జున్ రాంపాల్,గాబ్రియెల్లా



బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ మరోసారి పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. 'ధురంధర్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో విలన్‌గా మరింత గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ రాంపాల్.. తన ప్రియురాలు, మోడల్, నటి గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌ను అధికారికంగా వివాహం చేసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సహజీవనం చేస్తున్న ఈ జంట తాజాగా తమ బంధానికి అధికారికంగా మూడుముళ్ల బంధంతో ముగింపు పలికింది. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌లు ఉత్తర గోవాలోని మపుసా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నట్లు సమాచారం. సాయంత్రం 4 గంటల సమయంలో ఈ జంట కార్యాలయానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. పెళ్లి సందర్భంగా ఇద్దరూ ఎలాంటి హంగూ ఆర్భాటాలకు వెళ్లకుండా చాలా సింపుల్‌గా సాధారణ దుస్తుల్లో కనిపించారు. రిజిస్టర్ మ్యారేజ్ సమయంలో కుటుంబ సభ్యులు, కొందరు స్నేహితులు, అత్యంత సన్నిహితులు మాత్రమే వారితో ఉన్నట్లు సమాచారం. గోవాలో అమల్లో ఉన్న యూనిఫామ్ సివిల్ కోడ్ నిబంధనల ప్రకారం వీరి వివాహం నమోదు చేసినట్లు మపుసా సబ్-రిజిస్ట్రార్ సూరజ్ వెర్నేకర్ వెల్లడించారు. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్ 2018 నుంచి రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. చాలా కాలంగా కలిసి జీవిస్తున్న ఈ జంట తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను మాత్రం పెద్దగా బయటకు వెల్లడించలేదు. అయితే సోషల్ మీడియాలో అప్పుడప్పుడు కలిసి కనిపిస్తూ తమ అభిమానులకు తమ బంధాన్ని పరిచయం చేస్తూ వచ్చారు.

# ఇరుముడి బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్

మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇరుముడి' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో మంచి జోష్‌లో దూసుకెళ్తుంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా.. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందనతో భారీ వసూళ్ల దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'ఇరుముడి'కు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే పూర్తి నమ్మకంతో ముందుకు వెళ్లినట్లు సమాచారం. కథ, కాన్సెప్ట్‌పై నమ్మకం ఉన్నప్పటికీ.. ఓటీటీ రైట్స్ విషయంలో సినిమా స్టార్టింగ్‌లో మాత్రం అనుకున్న స్థాయిలో ఆసక్తి కనిపించలేదనే ప్రచారం జరిగింది. ముఖ్యంగా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ తొలుత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్‌పై పెద్దగా ఆసక్తి చూపలేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపించింది. అయినప్పటికీ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కడా వెనక్కి తగ్గకుండా.. కథ, రవితేజ పాత్ర, శివ నిర్వాణ టేకింగ్‌పై ఉన్న నమ్మకంతో ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. సినిమా ప్రమోషన్స్ మొదలైన తర్వాత పరిస్థితులు మారినట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ముఖ్యంగా 'ఇరుముడి' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తర్వాత సినిమాపై ఒక్కసారిగా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడంతో పాటు, ఈ చిత్రంలో రవితేజను ఇంతకుముందెన్నడూ చూడని విధంగా కొత్త తరహా పాత్రలో చూపిస్తున్నారనే విషయం బయటకు రావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు ఈ మూవీపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ క్రేజ్‌ను గమనించిన నెట్‌ఫ్లిక్స్.. ఆ తర్వాత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్ కొనుగోలుకు ఆసక్తి చూపినట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు మైత్రీ మూవీ మేకర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఓటీటీ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు ప్రస్తుతం సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ప్రస్తుతం థియేటర్లలో ఈ సినిమాకు వస్తున్న స్పందనను చూస్తే.. మైత్రీ మూవీ మేకర్స్ ఈ కథపై పెట్టుకున్న నమ్మకం ఫలించినట్లే కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒకవైపు బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి వసూళ్లు సాధించే దిశగా దూసుకెళ్తుండగా.. మరోవైపు డిజిటల్ రైట్స్ దక్కించుకున్న నెట్‌ఫ్లిక్స్‌కు కూడా ఈ విజయం కలిసొచ్చే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




# స్పిరిట్ కోసం భారీగా పారితోషికం డిమాండ్ నటి దీపికా పదుకొణెపై ప్రణయ్ ఆరోపణలు



ప్రభాస్ హీరోగా సందీప్ వంగా దర్శకత్వంలో రానున్న చిత్రం 'స్పిరిట్' నుంచి దీపికా పదుకొణె వైదొలగడంపై అప్పట్లో తీవ్ర చర్చ జరిగింది. తాజాగా సందీప్ సోదరుడు ప్రణయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆమె ప్రాజెక్ట్‌ను నుంచి వెళ్లిపోవడానికి కారణాన్ని పంచుకోవడంతో ఈ విషయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. దీపిక ఈ సినిమా నుంచి వైదొలగడానికి కారణాన్ని ప్రణయ్ వివరించారు. తన డేట్స్ సర్దుబాటు చేయడంతో పాటు దీపిక భారీ పారితోషికం అడిగారని చెప్పారు. అలాగే సినిమా లాభాల్లో 10 శాతం వాటా అడిగారని తెలిపారు. ఈ కామెంట్స్ ఒక్క రోజుల్లోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారాయి. తాజాగా దీనిపై ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేసి తన స్పందనను పరోక్షంగా తెలిపారు. 'ఒక మహిళ ఇలాంటి డిమాండ్‌లు చేస్తే సహించలేకపోతున్నారు. ఆమె నో చెప్పడం వల్ల ఈగో సమస్యలు వచ్చాయి. ఇది కేవలం పురుషాధిక్య అహంకార సమస్య మాత్రమే అని ఇన్‌స్టాలో ఒకరు పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది. హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న 'స్పిరిట్' లో మొదట దీపికను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు సందీప్ ఆమెతో ఏడాదిన్నర వర్క్ చేశారు. అయితే ఆ తర్వాత దీపిక స్థానంలోకి త్రిప్తి దిమ్రిని

# తమిళ చిత్ర పరిశ్రమలో సంక్షోభం.. సెప్టెంబర్ 1 నుంచి కొత్త సినిమాల విడుదల బంద్

కోలీవుడ్‌లో థియేటర్లు మరియు ఓటీటీ వేదికల మధ్య నెలస్థితుల నడుమ తమిళ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ మరియు తమిళనాడు యాక్టివ్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సంయుక్తంగా అత్యంత కీలకమైన సంచలన నిర్ణయం తీసుకున్నాయి. వచ్చేనెల సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కొత్త తమిళ సినిమాల థియేట్రికల్ విడుదలతో ప్తిగా నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించసం 8 వారాల (రెండు నెలలు) తర్వాతే చిత్రాలను ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో స్ట్రీమింగ్ చేయాలనే డిమాండ్‌పై థియేటర్ల యజమానులు, డిస్ట్రిబ్యూటర్లు పట్టుబడుతున్నారు. అయితే, ఈ నిబంధనలనటా కోట్లాది రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లుతోందని, దీనిపై స్పష్టత వచ్చే వరకు వెనక్కి తగ్గేది లేదని నిర్మాతలు స్పష్టం చేశారు. ఈ వివాదం కేవలం థియేటర్లు, ఓటీటీలకే పరిమితం కాకుండా కోలీవుడ్‌లో పెద్ద ఎత్తున సంక్షోభానికి దారితీసింది. ఈ ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు, పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై తమిళనాడు ప్రభుత్వం జోక్యం చేసుకుని తగిన పరిష్కారం చూపాలని ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కోరుతోంది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు సంబంధిత శాఖల మంత్రులను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు వారు వెల్లడించారు. సెప్టెంబర్ 1 నుంచి అన్ని రకాల సినీ కార్యకలాపాలు నిలిచిపోనుండటంతో తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్రమైన అనిశ్చితి నెలకొంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma